కథ

# అందానికి అర్థం

రాఘవరావు మాష్టారు ఒకటే హడావిడి పడిపోతూ భార్య తులసమ్మని కంగారు పెట్టేస్తున్నారు. ఆరోజు వారి పెద్దమ్మాయి మనీషాకి తొలిసారిగా పెళ్ళి చూపులు జరుగబోతున్నాయి. అదీ ఆయన కంగారుకి...హడావిడికి అసలు కారణం.

అబ్బాయికి బ్యాంకులో దర్జాగా ఆఫీసర్ ఉద్యోగం. కట్నం కానుకల పట్టింపు లేదు. అబ్బాయికి తల్లిదండ్రులు లేరు. ఒంటి రంగు నలుపు. ఇవి పెళ్ళిళ్ళ పేరయ్య అందించిన వివరాలు.

ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్న ఆయనకి స్థిరాస్తులేమీ లేవు. జీతం డబ్బులతోనే ఎలాగోలా సంసారాన్ని నెట్టుకొస్తున్నారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగాల ప్రయత్నాలు చేస్తున్న మనీషాకి పెళ్ళి చేసేస్తే...ఇక మిగిలింది కొడుకు రవి. కూతురు శిరీష.

అబ్బాయి ఉద్యోగం బాగా నచ్చింది. 'కట్నకానుకల పట్టింపు లేదు' ఆ మాట ఆయన్ని బాగా ఆశ పెట్టింది. మొలతాడు కట్టిన ప్రతి మగాడు కట్నం కోసం ఎగబడుతుంటే...ఆఫీసర్ ఉద్యోగి కట్నం వద్దనటం మధ్యతరగతి కుటుంబీకులైన రాఘవరావు మాష్టార్ని ఆనందపరచటం..ఆశపెట్టడం అసహజమేమి కాదుగదా!

ఇహ అందం మాటకొస్తే నలుపు నారాయణ మూర్తి అన్నారు. ఎర్రగా..బుర్రగా వుంటే కొరుక్కు తింటామా ఏవిటి?

ఆ మాటకొస్తే మాష్టారు నలుపు...తులసమ్మ దబ్బపండు ఛాయతో మెరిసిపోతుంది. పిల్లలు ముగ్గురూ తల్లిపోలికలే. ఆయన పేదరికం అలా రాజీ పడిపొమ్మంది. పెళ్ళి చూపులు ఏర్పాటు చేశారు.

కన్న తండ్రి...తన సుఖం...సంతోషం...క్షేమం ఆశించే మొదటి వ్యక్తి. నిరభ్యంతరంగా పెళ్ళి చూపులకి తలవంచింది.

పెళ్ళి వారొచ్చారు. అతిథి మర్యాదలు జరిగాయి. మనీషాని హాల్లోకి తీసుకొచ్చారు. ఆమెలో సిగ్గు, భయం పోటీ పడుతున్నాయి. బిడియంతో ఆమె తలవాలిపోయింది.

రాఘవరావు దంపతులు పెళ్ళికొడుకుని చూడగానే మొహాలు ముడుచుకున్నారు.

ప్రక్కనున్న ముత్తైదువ మనీషా చెవిలో హెచ్చరించగా దడదడలాడే గుండెల్తో అలవోకగా తలెత్తి చూసింది. అప్పటివరకు తన్మయత్వంతో చూస్తున్న అబ్బాయి చూపులు...ఆమె చూపులతో కలవగానే...పలువరుస ఠక్కున మెరిసేలా చిరునవ్వు చిందించాడు.

ప్రతిగా మనిషా పెదవుల మీద సన్నజాజి విరిసినట్టు చిన్న నవ్వు విరిసింది.

''అక్కా! పెళ్ళికొడుకు బూచాడిలా వున్నాడే!'' పెళ్ళి వారు వెళ్ళిన తర్వాత పదిహేడేళ్ళ రవి...పదిహేనేళ్ళ శిరీష మొహాలు అదోలా పెట్టి అన్నారు.

తన గదిలో కూచుని కిటికీలోంచి కన్పిస్తున్న కెంజాయ రంగుని చూస్తున్న మనీషా నవ్వుతూ 'బాగానే వున్నారుగా'' అంది.

ఇద్దరూ ముఖాలు చూసుకున్నారు. ''అయితే నువ్వతన్ని చూళ్ళేదన్నమాట'' అన్నారు- నీ మాటల్లో నిజం లేదు సుమా అన్నట్టు.

''ఎందుకు చూళ్ళేదు..బాగా చూశాను..చాలా బాగున్నారు కూడా'' ఆమె పెదాల మీద సన్నని చిరునవ్వు.

''ఏవిటి బాగుంది! కాకి ముక్కుకి దొండపండులా, ఛఛ నలుపంటే ఏదో మామూలు నలుపే కదా! ఏదోలే సరిపెట్టుకుందాం అనుకున్నాను. చూస్తూ...చూస్తూ నీ గొంతుకోయలేను తల్లీ! బంగారు బొమ్మలాంటి నిన్ను ఆ అవాకారికి అంటగట్టలేను. నువ్వు బాధపడకు! మన్మథుడిలాంటి కుర్రాడ్ని తీసుకొస్తాను'' కూతురి మాటల్ని విన్న రాఘవరావు మాష్టారు గదిలోకొచ్చి ఆవేశంగా అన్నారు.

మనీషా లేచి లైటేసింది.

''అదేంటి నాన్నా! చక్కటి బ్యాంకాఫీసర్. ఆయనకేం తక్కువైందని మీరంతా అలా మాట్లాడుతున్నారు.''

''నన్నూ...నా పేదరికాన్ని పరీక్షిస్తున్నావా అమ్మా..కట్నం వద్దన్నారని ఏదో ఆశపడ్డానే కానీ నేను కసాయి వాడ్ని కాదమ్మా..నీ కన్నతండ్రిని'' బాధగా పలికారు.

''నేనింకా చిన్న పిల్లని కాదు నాన్నా..బాగా ఆలోచించుకొనే నా నిర్ణయం స్పష్టంగా చెబుతున్నాను. ఆయన నాకు బాగా నచ్చారు.'' ఆ మాట చెప్పినపుడు కొంచెం సిగ్గుపడినా మనస్ఫూర్తిగా చెప్పింది.

''ఏవిటే? అతగాడు నీకు అంత బాగా నచ్చాడా?'' ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసింది తల్లి.

''అసలు అక్కకి ఏమైంది రోజు...? దెయ్యమో పట్టలేదు కదా! పిచ్చి పిచ్చిగా మాట్లాడుతోంది'' అనుకుంటున్నారు తమ్ముడు, చెల్లి.

''నల్లగా..స్ఫోటకంతో అసహ్యంగా వున్న అతను నీ..కు..''

''ఆగండి నాన్నా! నల్లగా వుంటే మనుషులు కారా! అంద వికారులు పెళ్ళికి అనర్హులా? ఎందుకతని రూపాన్ని ఎత్తి చూపి పదే పదే విమర్శిస్తారు?''

ఆమె గొంతులోని కరుకుదనానికి విస్తుపోయి చూశారు తల్లిదండ్రులు.

తమ్ముడు..చెల్లి ఆకేసి భయంగా చూశారు.

★★★

ఇంటికి వున్న పెద్ద తాళం చూడగానే ఆమెకి ముచ్చెమటలు పోశాయి. తనొస్తున్నట్టు టెలిగ్రాం ఇచ్చే బయలుదేరింది.

బ్యాడ్‌లక్...వాళ్ళు అప్పటికే ఏదో వూరు పెళ్ళికి వెళ్ళార్ట. ఈ మహానగరంలో తనకి తెలిసిన ఒకే ఒక్క స్నేహితురాలు కమల.

ఆమె వుంటుందన్న ధీమాతో నాన్న వస్తానన్నా వద్దని ఒక్కదాన్నే వచ్చాను. ఛ్...ఎంత తెలివి తక్కువగా ప్రవర్తించాను. ఇప్పుడేం చేయాలి?...ఎక్కడికెళ్ళాలి?...మహారణ్యంలో ఒంటరిగా చిక్కుబడిపోయినట్టు..అంతా గందరగోళంగా..అగమ్యగోచరంగా వుంది.

భుజానికున్న బ్యాగు భారంగా తోచి..భుజం మార్చుకుంది.

రాత్రి ఏడు గంటలు దాటింది. చుట్టూ విద్యుద్దీపాలు పట్టపగల్ని మరిపింప చేస్తున్నా..తన చుట్టూ గాఢమైన చీకటి కమ్ముకున్నట్టు భయంతో వణికిపోయింది.

హోటల్లో రూం తీసుకొనేంత గొప్ప ఆర్థిక స్థితి తనకి లేదు. అయినా కొత్తవూళ్ళో ఒంటరిగా వుండి హోటల్లో రూం తీసుకోవటం కూడా సేఫ్ కాదు.

ముఖ పరిచయమైనా లేని వూళ్ళో ఎక్కడికెళ్ళాలి? ఏం చేయాలి? దిక్కుతోచక..గమ్యం లేని బాటసారిలా నడక సాగించింది.

క్రమంగా ఆకాశం మేఘావృతమైంది. చల్లని గాలి జివ్వుమని ఆమె నున్నటి చెంపల్ని తాకు


తున్నా చిరుచెమట్లు స్తున్నాయి. అల్లా..అలా..ఆమె పాదాలు ముందుకి సాగు తూనే వున్నాయి.

ఇంతలో...టప్ మని రాలిన ఓ చినుకు ఆమె చెక్కిల్ని ముద్దాడింది. ఫ్లాష్‌లా ఐడియా..చమక్ మని మెరిసింది.

ఆమెలో ఉత్సాహం కట్టలు తెంచు కుంది. ఆత్మవిశ్వాసంతో ఆమె అడుగులు బలంగా పడినయ్. ఇప్పుడామె గమ్యం రైల్వేస్టేషన్.

టప్..టప్..టప్..చినుకుల జోరు పెరి గింది. అదే జాలీ మూడ్ అయితే చిట పట చినుకులు పడుతూ వుంటే..చెలికాడే సరసన వుంటే'' అంటూ హాయిగా పాడుకొనేది. కానీ...

ఇప్పుడేమో చిటపట చిను కుల్లో గమ్యాన్ని చకచకా ఎలా చేరుకోవాలా? అని చుట్టూ కలయచూ



సింది..ఊహు..ఎక్కడా...ఒక్కటంటే ఒక్కటి కూడా ఆటో కనబడలేదు.

రోడ్డు మీద నడుస్తున్న జనాలు తమ నడకని పరుగులుగా మార్చుకున్నారు. వర్షం పెరి గింది..దానికి గాలి కూడా తోడైంది. పాదచా రుల్లో హడావిడి ఎక్కువైంది.

ఆ పరిణామానికి ఆమె ఒక్కసారిగా వులిక్కిప డింది. అప్పటికే పూర్తిగా తడిచిపోయింది. కాళ్ళకి చుట్టుకుపోయిన చీర అడుగు ముందుకు పడ నీయటం లేదు.

చూస్తోంది గానే గాలీ వర్షంతో ప్రకృతి బీభత్సంగా తయార య్యింది.

రోడ్డు ప్రక్కనే వున్న గేటు తీసుకొని ఆ చిన్న వరండాలో నిలబడింది. ఎడాపెడా కురుస్తున్న వర్షం వల్ల వరండాలో ఐదు నిముషాలకి మించి నిల బడ లేకపోయింది.

సంశయిస్తూనే మరో ఐదు నిముషాలు

**కర్లపూడి విజయలక్ష్మి**

వర్షంలో తడుస్తూ గడిపింది.

ఈడ్చికొడుతున్న పెనుగా లికి తట్టుకో లేక...తప్పనిసరై మొహమా టంగానే

తలుపు కొట్టింది.

తలుపు వెంటనే తెరుచు కొంది.

తలుపు తీసిన వ్యక్తి ఆమెని చూస్తూనే..

''అరెరె..బాగా తడిచిపోయారే! లోపలికి రండి!''

మర్యాద పూర్వకంగా ఆహ్వానించాడు.

జంకుగా లోపలికెళ్ళింది.

ఆమె లోపలికి రాగానే తలుపు మూసి..లుంగీ బనియన్‌తో వున్నతను లోపలి గదిలోకెళ్ళి షర్ట్ వేసుకొచ్చాడు.

ఆమె చుట్టూ కలియ జూస్తోంది.

నీట్‌గా సర్దిన రూమ్ చూడముచ్చటగా వుంది. ఖచ్చితంగా ఇది బాచ్‌లర్స్ వుండే ఇల్లు కాదు. ఆ ఆలోచనకే ఆమె రిలీఫ్‌గా ఫీలయ్యింది.

''రూమ్‌ని తర్వాత వాచ్ చెయ్యొచ్చు..ముందు భుజానికున్న భారాన్ని దింపుకుని..ఈ టవల్ తీసుకొని తుడుచుకోండి...లేకుంటే కోల్డ్ చేస్తుంది..మీ బట్టలు కూడా బాగా తడిచిపోయాయి..'' అన్నాడు ఆమె చూపుల్ని పసి కట్టినట్టు.

దొరికిపోయిన దొంగలా ఇబ్బందిగా ఫీల యినా..అది కనబడకుండా దాచేస్తూ ''మీ మిసెస్ ఏరి?'' అడిగింది.

''లేరండి!''

''ఊరెళ్ళారా?'' ఆమె గుండెల్లో గుబులు మొదలైంది.

''ఇంకా రాలేదండి!''

''ఎప్పుడొస్తారు?'' అనుమానంగా చూస్తూ

భయంగా అడిగింది.

''తెలీదండీ!'' అమాయకంగా అన్నాడతను.

విస్తుపోయి చూసింది ''నేను ఎక్కువగా చొరవ చూపిస్తున్నానను కుంటే..పోతే..డా..రీ....'' అర్ధోక్తితో ఆపేసింది.

''పకపకా నవ్వేసి అన్నాడు ఏవండోయ్! పైకి రాక్షసుడిలా కన్పించినా నేను కాస్త మంచివాడినే నండి..మీరు చాలా దూరం వెళ్లిపోతున్నారు. భార్య ఇంట్లో లేనంత మాత్రాన కట్నం కోసం తన్ని తరిమేశాననుకుంటున్నారా? నేను వరకట్నానికి వ్యతిరేకిని. అయినా నాకింకా పెళ్ళి కాలేదు లెండి'' కొద్దిగా సిగ్గుపడుతూ అన్నాడు.

నాయనా నీకు పిల్లనివ్వటమే దండుగ...అయినా ఏ ఆడపిల్లా నిన్ను చూసి పెళ్ళి చేసుకోటానికి ముందుకొస్తుంది అనుకొని..

''మరి..ఇ..ల్లు...ఇంత అందంగా'' విస్మయంగా అంది.

''నేను సర్దాను'' కాస్త సిగ్గుపడ్డాడు.

''మార్వలెస్'' మెచ్చుకోలుగా అంది.

''థాంక్స్..మాటలు తర్వాత..మీ దగ్గర పొడి బట్టలు..?''

''నా బ్యాగులో వున్నాయి లెండి.''

''అలా ప్రక్క గదిలోకెళ్ళి మార్చుకోండి.''

ఆమె గదిలోకెళ్ళింది. బయట వర్షం తగ్గలేదు..తప్పనిసరిగా వుండిపోవాల్సిన స్థితి...కానీ..కానీ..ఒక వంటరి మగాడ్ని నమ్మి..ఈ బీభత్స వాతావరణంలో ఈ రాత్రి ఎలా గడపాలి? ఫూల్‌లా ప్రవర్తించినందుకు తనకీ శాస్తీ జరగాల్సిందే.

ఆలోచనలతోనే తడి బట్టలు విప్పేసింది.

ఇంతలో హఠాత్తుగా పవర్ కట్....

వులిక్కిపడింది.

తలుపునకు బోల్టు సరిగా వేశానా? లేదా? అనుమానం పీకుతోంది. ఏ అగ్గిపెట్టెకోసమో..తడుముకుంటూ వచ్చి..ఆపై ఆలోచించటానికే భయంతో వణికిపోయింది.

ఛీ ఛీ పాడు వర్షం ఇప్పుడే రావాలా? తన పరిస్థితికంతటికి వర్షమే కారణం అన్నట్టు తిట్టుకుంది.

అదురు పుట్టించే ఆలోచనలతోనే డ్రెస్ మార్చుకొని బయటకొచ్చింది. ముందు గదిలో కాండిల్ వెలుగులు విరజిమ్ముతోంది.

కుర్చీలో కూచుని ప్రశాంతంగా కాండిల్ కేసి చూస్తున్న అతన్ని చూడగానే తనని తనే నిందించుకుంది.

ఆమె వచ్చిన అలికిడికి తల తిప్పి...ఆమెకేసి పరీక్షగా చూశాడు. తెల్లని నైటీలో దేవతలా తోచింది. నైటీలోంచి నల్లటి బ్రా లీలగా కన్పిస్తోంది. టవల్‌తో తుడిచిందేమో కొద్దిగా తడి ఆరిన ఆమె కేశ సంపద భుజాల చుట్టూ పరుచుకుంది. తెల్లటి నుదుటి మీదకి వాలిన ముంగుర్లు చందమామలాంటి ఆమె ముఖానికి అద్భుతమైన అందాన్నిస్తున్నాయి.

మరీ అలా చూడ్డం సంస్కారం కాదనిపించి తల తిప్పుకొన్నాడు.

ఈమె చాలా అందంగా వుంది అనుకోగానే అతనిలో చిన్న వులికిపాటు.

కూర్చోండి...తనకెదురుగా వున్న కుర్చీని ఆఫర్ చేసి ఫ్లాస్కులో వున్న వేడి టీని రెండు కప్పుల్లో పోసి ఆమెకి ఓ కప్పు అందించాడు.

థాంక్స్ చెప్పి తీసుకుంది.

బయట వర్షం కురుస్తూనే వుంది. ఆ చల్లటి వాతావరణంలో వేడి వేడిగా తాగుతోంటే ఎంతో ఆహ్లాదంగా అన్పించింది ఇద్దరికీ.

''ఆ..మీ వివరాలు చెప్పండి'' అన్నాడు టీ పూర్తి చేసి.

''నా పేరు మనీషా...రేపు నాకు బ్యాంకు టెస్ట్ వుంది. ఇక్కడ నా ఫ్రెండు వుంది కదాని ధైర్యంగా ఒక్కత్తిని వచ్చేశాను. వచ్చి చూస్తే ఇంటికి తాళం పెట్టుంది..'' అప్పచెప్పినట్టు గబగబా చెప్పేసింది.

బ్యాగులోంచి కాల్ లెటర్ తీసిచ్చింది.

చూసి ''ఆ కాలేజీ ఇక్కడికి చాలా దగ్గరండి. మీకు నా వివరాలు చెప్పలేదు కదూ..నా పేరు గోపాల్. బ్యాంక్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాను.'' మళ్ళీ తనే అన్నాడు. ''మీ ఫ్రెండ్ లేదని బెంగపెట్టుకోకండి..నేనే మీ ఫ్రెండుననుకొని..హ్యాపీగా టెస్ట్ రాసెయ్యండి..'' ఫ్రెండ్లీగా నవ్వాడు.

ఆమె నవ్వలేకపోయింది.

అసలు ఈ రాత్రి గడుస్తుందా? మళ్ళీ అనుమానం తలెత్తింది.

అతని రూపం భయం కలిగిస్తోంది..చూడబోతే మనిషి మంచివాడిలానే ఉన్నాడు. కానీ..వర్షం..చీకటి..ఏకాంతం...అమ్మో తలుచుకుంటేనే గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి.

''హలో!..మనీషాగారూ! ఏవిటలా మౌనంగా వుండిపోయారు? ఈ వాతావరణంలో నన్ను చూసి భయపడుతున్నారు కదూ!'' ఆమె ఆలోచనలని పూర్తిగా చదివినట్టడిగాడు.

''భయమా? భయమెందుకు?..భయమెందుకు'' తడబడింది.

''ఏవండోయ్..నా రూమ్‌లో అద్దముంది తెలుసా'' నవ్వాడు.

''...''

''మీరేమైనా అనుకోండి..ఊహించుకోండి..ఈ భయంకర వాతావరణంలో మీరు వెళ్ళిపోలేరు. ఒక వేళ వెళ్ళినా మీ ఇబ్బందులు భగవంతుడికే ఎరుక.''

ఆమె భయంగా చూసింది.

''సో..మీరు నా అతిథిగా వుండిపోండి. కానీ మర్యాదలు చేయటానికి నా దగ్గర ఈ అరటిపళ్ళు తప్ప నా వద్ద మరేమియునూ లేదు..'' తమాషాగా అని నాలుగు అరటిపళ్ళు ఆమె చేతిలో వుంచాడు.

అతని మాటలకి మొదటిసారిగా ఆమె పెదాలు కొద్దిగా విచ్చుకొని చిరునవ్వు విరిసింది.


వర్షం కురుస్తూనే వుంది.


టైం పది దాటింది...

ఇంతలో కరెంట్ వచ్చింది.

''మీరు ఎక్కువగా మెలకువగా వుండటం అంత మంచిది కాదు. మీరు ఈ గదిలో పడుకోండి...బోల్టు వేసుకోండి'' గుడ్‌నైట్ చెప్పి తను ప్రక్క గదిలోకి వెళ్ళాడు.

అరటి పళ్ళు తిని..పుస్తకం తీసుకొని మంచం మీద వాలింది. ఆమె కళ్ళు అక్షరాల వెంట పరుగు తీస్తున్నా...ఆలోచన్లు మాత్రం కందిరీగల్లా ముసు



రుతున్నాయి. ఇతన్ని ఎంతవర నమ్మొచ్చు. గొ(్రె కాసేవాడిని కాక కసాయివా ్ని నమ్మినట్టు గుడ్డిగా ఇతని మాటలు నమ్మి ఇ ్కడే వుండిపోయానేంటి?..

ఏ అర్థ రాత్రో తలుపులు పగల ట్టుకొని వచ్చి అఘాయిత్యం చేస్తే తన జీవితం ఏ వుతుంది?

ఎంతగా అరిచి గోల చేసినా ఈ గాలీ..వర్షంలో ఎవరికి వినిపిస్తుంది? ఎవరాదుకు టారు. మరోసారి తెలివి తక్కువగా ప్రవర్తిం సాలెగూట్లో ఈగలా ఇరుక్కుపోయానే....బో వేసుకోటం మర్చిపోయి..పిచ్చి పిచ్చి ఆలోచన ్తో ఎప్పటికో అలానే నిద్రపోయింది.

అదే సమయానికి అతనికి నిద్ర పట్టడం లేదు. మూసిన కళ్ల ముందు ఆమె అం మైన రూపం కదుల్తోంది.

కవ్విస్తోంది..రా..రమ్మని ఆహ్వా స్తోంది.

ఇరవై ఏడేళ్ళ అతని మనసు తొ సారిగా ఆడపిల్ల ఆలోచనతో వుక్కిరిబిక్కిరవుత ంది.

ఆమె ఏం చేస్తూ వుంటుంది. ని వపోతోందా? పోనీ ఒకసారి చూస్తేపోలా! కానీ గొట్టం ఎలా? బోల్టు వేసుంటుందిగా అసలు బో ్టు వేసుందో లేదో ఒక్కసారి చూస్తే ఏవైందిట.

దిగ్గున లేచాడు.

మెల్లగా అడుగులేస్తూ దొంగపిల్ల లా వచ్చి తలుపుతోసాడు.

గుండెల మీద వున్న పుస్తకం మె ఉచ్ఛ్వాస నిశ్వాసాలకి చిన్నగా కదుల్తోంది. ఫుల్‌స్పీడ్‌లో వున్న ఫాన్ గాలికి నైటీ కొద్దిగా కి జరిగింది. తెల్లటి నున్నటి కాళ్ళు మెరుస్తూ క ంచాయి.

అంతే..తమకంగా ఆమె మీదకి ంగాడు.

''ఛీ..దుర్మార్గుడా వదులు..ని ్న నమ్మటం నా బుద్ధి తక్కువ. అందమైన ఖమే లేని నీకు..అందమైన హృదయం ఉం ందనుకోటం నా అవివేకం. నేను వూహించినట్టే రుగుతోంది. ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పి నమ్మి వావు! చీకటి పడితేగాని నీ నిజ స్వరూపం బయ పడలేదు..

వదులు..నన్నొదులు..''గట్టిగ కౌగలించుకున్న అతన్ని విదిలించుకున్నా అత పట్టు సడలలేదు.

హఠాత్తుగా ఏవో గంటల శబ్ద వినపడింది.

కళ్లు తెరిచి చూసింది.

తెల్లారి ఆరు గంటలైంది. గదిలో అతను లేడు. తనే పిల్లో గట్టిగా కౌగలిం కొని..వదులు..వదులు..ఛీఛీ ఇం హేయంగా ఎలా ఆలోచించ గ గింది?

ఇంత నికృష్టపు ఆలోచన అతని లేదేమో కానీ తనకే వున్నట్టుంది అనుకోగానే ఆమె మొహం అవమానంతో ముడుచుకుంది.

అతని మొహం చూడాలంటేనే ఆమె అదోలా ఫీలయ్యింది.

టెస్ట్ రాసి ఆ సాయంత్రం బండికి వెళ్ళిపోయింది. వెళ్ళేముందు..

''మీరు చేసిన హెల్ప్ నేనెప్పటికీ మరిచిపోలేను గోపాల్ గారూ! అది ఎన్నిసార్లు థాంక్స్ చెప్పినా తీరేది కాదు. మీరోసారి మా వూరు రండి'' అభ్యర్థించి అంది.

''మీ పెళ్ళికి పిలవండి. తప్పకుండా వస్తాను.'' నవ్వి అన్నాడు.

ఆమె అందంగా సిగ్గుపడింది.

★★★

''ఇప్పుడు చెప్పండి నాన్నా! అతను అనాకారా!''

నలుగురూ నోట మాటరాక చూస్తుండిపోయారు.

మనీషా గోపాల్‌ల పెళ్ళి జరిగిపోయింది.

ఆ రాత్రి...

''మనీషా! నేను నీకు నచ్చానా? లేక మీ వాళ్ళ బలవంతం మీద...'' తన మనసులో తిష్ట వేసుకుని కూర్చున్న అనుమానాన్ని బయట పెట్టాడు.

''నిజం చెప్పమంటారా?'' కళ్లు రెపరెపలాడించింది.

ఆమె ఏం చెబుతుందోనని అతను ఆత్రంగా చూస్తున్నాడు.

''ఇది పూర్తిగా నా ఇష్టంతో జరిగిన పెళ్ళి''

''నిజంగా!'' అతను ఆశ్చర్యంగా చూశాడు.

''అవును. మా వాళ్ళకి మీరు నచ్చలేదు. పెళ్ళి చూపుల్లో సాధారణంగా పైపై అందాన్నే చూస్తారు. కానీ ఆ అరుదైన సంఘటన వల్ల..మీ మనసుని. మరీ స్పష్టంగా చూసే అవకాశం నాకు లభించింది. అందానికి అర్థం చెప్పింది మీ అందమైన హృదయం.''

అతను ఆమెకేసే కన్నార్పకుండా చూస్తున్నాడు.

''కథల్లోనూ..సినిమాల్లోను ఎన్నో సంఘటనలు చదివాను..చూశాను. ఒంటరిగా ఆడపిల్ల ఆశ్రయం కోరితే..అవసరాన్ని..అవకాశంగా మార్చుకొనే కామాంధులెందరో! నేను ఆ రాత్రి పుస్తకం తెరిచానేగానీ..అవే దృశ్యాలు మళ్ళీ మళ్ళీ రివైండ్ అవుతుంటే భరించరాని టెన్షన్‌తో క్షణం..క్షణం నరకాన్ని చూశాను. నా తెలివి తక్కువ తనానికి అనుక్షణం తిట్టుకున్నాను..కనిపించని దేవుళ్ళందర్నీ వేడుకున్నాను. ఆందోళనతో నిండిన ఆలోచనలతో సతమతమవుతూ బోల్ట్ వేయటం కూడా మర్చిపోయాను. తెల్లవారుతుండగా నిద్రలోకి జారుకున్నాను.''

ఆరోజు రాత్రి ఆమె అనుభవించిన టెన్షనంతా..ఇపుడు ఆమె మొహంలో కన్పిస్తున్నట్టు ''నిజంగా అంత భయపడ్డావా?'' అన్నట్టు ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

''అయినా నేను నేనుగానే మీ ఇంటి నుండి బయటపడ్డాను. ఆ వర్షం కురిసిన రాత్రి మిమ్మల్ని చూసి చాలా భయపడ్డాను. ఆకలిగొన్న పులిబోనులో చిక్కిన లేడిలా వణికిపోయాను.''

''అనుమానాలతోను...పిచ్చి పిచ్చి ఆలోచనలతోను గడిచిన ఆ రాత్రి ..తెల్లారితే! మూర్తీభవించిన సంస్కారాన్ని చూడగలిగాను. మానవత్వం వునికి తెలుసుకోగలిగాను.''

అతను కళ్ళు విప్పార్చుకొని చూస్తున్నాడు.

''ఆ క్షణం నుంచీ మీరంటే నాకెంతో గౌరవం...అభిమానం ఏర్పడ్డాయి...అవే మన పెళ్ళికి దారి తీసాయి..'' కళ్ళు ఆనందంతో మెరుస్తూండగా చెప్పింది.

''చూడు మనీషా! నేను అందంగా లేకపోవచ్చు నా మనసు మాత్రం నిరంతరం అందాన్ని ఆరాధిస్తుంది. నిద్రిస్తున్న నా మనసుని..వయసుని తట్టి లేపి తొలిసారిగా ఆడపిల్ల ఆలోచనలతో నా హృదయాన్ని నింపింది మాత్రం నీవే. మనది మొదటి పరిచయమే అయినా ఎందుకో ఆ రాత్రంతా నిన్ను చూస్తూ కూచుంటే ఎంత బావుణ్ను అనిపించింది. సిల్లీగా వుంది కదూ!'' ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకొని అన్నాడు.

''ఎంత మాత్రమూ కాదు. మీ అభిప్రాయం చెప్పారు. మనకి మన ఫీలింగ్సే ముఖ్యం. జీవితంలో మాధుర్యం వుండాలంటే మనసు ఎంతో ముఖ్యం.''

అతని చేతుల్లో ఆమె మృదువైన వేళ్ళు..

తొలిసారిగా స్త్రీ సాన్నిహిత్యం..సుకుమారమైన ఆమె స్పర్శ...

అతని మేను అదోలా అయ్యింది.

ఆమెదీ అదే స్థితి! ★

